# ఘనంగా గోదా రంగనాథుల కల్యాణం


గోదా రంగనాథుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


కుంతీ మాధవ స్వామి ఆలయంలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

**పద్మనాభం:** పద్మనాభంలోని కుంతీ మాధవ స్వామి ఆలయంలో గోదా రంగనాథుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ముందుగా గోదా దేవి, అనంత పద్మనాభ స్వామి ఉత్సవ విగ్రహాలను గోస్తనీ నదిలోకి తీసుకెళ్లి నీలాటోత్సవం నిర్వహించారు. తదుపరి గోదాదేవి, రంగనాథుల విగ్రహాలకు అర్చక స్వాములు కల్యాణం జరిపించారు. ఎంపీపీ కంటుబోతు రాంబాబు, ఈవో నానాజీబాబు, పద్మనాభం సర్పంచ్ తాలాడ పాప, వైఎస్సార్ సీపీ నాయకులు తాలాడ పద్మనాభం, తాలాడ పైడిరాజు, కృష్ణాపురం ఎంపీటీసీ సభ్యురాలు కంటుబోతు లక్ష్మి, భక్తులు పాల్గొన్నారు. పాట్నూరులోని కోదండ రామ స్వామి ఆలయంలో గోదా రంగనాథుల కల్యాణం కనులపండువగా నిర్వహించారు. ప్రధాన అర్చకుడు ఏవీఆర్ శర్మ సహాయంతో అర్చక స్వాములు కల్యాణం నిర్వహించారు.

**భీమునిపట్నం:** భీమిలి కృష్ణా కాలనీ కొండపైనున్న కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం గోదా రంగనాథుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు అప్పలాచారి ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, రేలంగి పెదబాబు, కె.ముత్యాలరావు, సన్నిబాబు, శంకర్ పాల్గొన్నారు.

**ఆనందపురం:** మండలంలోని గుడిలోవలో రంగనాథస్వామి – గోదాదేవి కల్యాణోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు.

**కొమ్మాది:** స్థానిక అన్నంరాజు నగర్‌లోని శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో ఆదివారం శ్రీ గోదా రంగనాథ స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీధర స్వామి కల్యాణ విశేష ఘట్టం భక్తులకు వివరించారు.

# ప్రభాకర్‌నాయుడుకు అభినందనలు


ప్రభాకర్‌నాయుడుని అభినందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

**భీమునిపట్నం:** భీమిలికి చెందిన ఆర్.ప్రభాకర్‌నాయుడు వైఎస్సార్‌సీపీ యువజన విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలవగా... ఆయన ప్రభాకర్‌నాయుడుని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పగించిన బాధ్యతలు శ్రద్ధతో నిర్వహించి పార్టీ విజయానికి సహకరించాలని కోరారు. ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా పనిచేస్తానని వెల్లడించారు. నాయకులు బింగి హరికిరణ్‌రెడ్డి, కొయ్య రామకృష్ణ, ప్రగడ చంటి, లక్ష్ణకుమార్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం


బ్యాగులు పంపిణీ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు

**పద్మనాభం:** ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనలో అందరూ భాగస్వాములు కావాలని జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు సూచించారు. మండలంలోని శేరికండంలో పల్లంటి వారి కుటుంబ సభ్యులు సమకూర్చిన రూ.1.65 లక్షలు విలువ చేసే గన్నీ బ్యాగులు 255 ఇళ్లకు ఆదివారం సాయంత్రం ఆయన పంపిణీ చేశారు. శేరికండం సర్పంచ్ పల్లంటి చిన్నారావు, పల్లంటి తరుణ్ రాజు, నాయకులు సిరుగుడి ఆదినారాయణ, ఈర్ల ఈశ్వరరావు రిటైర్డు టీచర్ రెడ్డిపల్లి వెంకటరావు పాల్గొన్నారు.

# ఊరూరా సంక్రాంతి సంబరాలు


భీమిలిలో భోగి వేడుకల్లో పట్టణవాసులు


రేవళ్లపాలెంలో అతిథిని సత్కరిస్తున్న నిర్వాహకులు


కృష్ణంరాజుపేట పాఠశాల విద్యార్థుల సందడి


సంతపేటలో భోగి మంట వద్ద స్థానికులు


చంద్రంపాలెంలో ముగ్గులు పరిశీలిస్తున్న గ్రామ పెద్దలు

**తగరపువలస:** భీమిలి పరిధిలో సంక్రాంతి సంబరాలు ఆదివారం భోగి మంటలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. వేకువజామునే పలుకూడళ్లలో కలప వేసి పూజ చేసి భోగి మంటలు ప్రారంభించారు. పండగ సందర్భంగా చిట్టివలస కార్మికవాడ రద్దీగా కనిపించింది. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగం, ఉపాధి నిమిత్తం వెళ్లిన వారు సొంత గ్రామాలకు పయనమయ్యారు. దీంతో జాతీయ రహదారి రద్దీగా కనిపించింది. చిట్టివలసలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భీమిలి మండలం శింగనబంద పంచాయతీ కృష్ణంరాజుపేట యూపీ పాఠశాల విద్యార్థులు బొమ్మల వేషాలతో సందడి చేశారు.

**మధురవాడ:** సంక్రాంతి సంబరాలు మధురవాడలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. జీవీఎంసీ 6వ వార్డు రేవళ్లపాలెంలో నిర్వహించిన వేడుకల్లో స్థానికులు భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. జీవీఎంసీ 5వ వార్డు బొట్టవానిపాలెంలో 14 నుంచి 17 వరకు నిర్వహించే ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను కార్పొరేటర్ మొల్లి హేమలత ప్రారంభించారు. యువత వ్యసనాలు, కోడి పందేలు జోలికి వెళ్లకుండా వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్టు వారు చెప్పారు.

**భీమునిపట్నం:** భీమిలి బీచ్ సమీపంలోని పైలాన్ వద్ద భీమిలి ప్రెస్ క్లబ్, పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రముఖుల ఆధ్వర్యంలో సామూహిక భోగి పండగ ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు పెద్ద ఎత్తున జనం చేరుకుని భోగి మంట వెలిగించారు. సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్, బంగారు వర్తక సంఘం, వర్తక సంఘం, అయ్యప్ప సేవా సంఘం, ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి, స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్, జమ్మి చెరువు వాకర్స్ క్లబ్, కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీహరి కుసుమాంబ కోలాట నృత్య శిక్షకురాలి ఆధ్వర్యంలో ప్రగతి మహిళ మండలి సభ్యులు ప్రదర్శించిన నృత్యం ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన అలంకరణలు, ఎడ్లబండి, బసవన్న ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అడిదం కిశోర్, ముసునూరి సూర్య శ్రీనివాస్, కాళ్ల సన్నీ, అడిదం కుమార్, ప్రముఖులు మైలిపల్లి షణ్ముఖరావు, గంటా నూకరాజు, డాక్టర్ ఎన్.ఎల్.రావు తదితరులు పాల్గొన్నారు.

**పీఎం పాలెం:** మధురవాడ, పీఎం పాలెం పరిసర ప్రాంతాల్లో భోగి పండగ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. మధురవాడ శివశక్తి నగర్ రోడ్డులోని లక్ష్మీ టవర్స్, రేవళ్లపాలెం బ్లూ సిటీ అపార్ట్‌మెంట్, చంద్రంపాలెం పరిసర ప్రాంతాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

**మధురవాడ:** సంక్రాంతి సంబరాలు శిల్పారామం జాతరలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను కట్టి పడేశాయి. విశాఖపట్నం శ్రీ శివసాయి భరతనాట్య కళా బృందం వారిచే నిర్వహించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు అలరించాయి. శిల్పారామం అధికారి విశ్వనాథరెడ్డి పర్యవేక్షించారు.

# విద్యుదాఘాతంతో రైతు మృతి

**తగరపువలస:** భీమిలి మండలం శింగనబంద పంచాయతీ మద్దిలపేటకు చెందిన కనకల వెంకటేష్ (29) అనే రైతు విద్యుదాఘాతంలో శనివారం రాత్రి మృతి చెందాడు. పద్మనాభం మండలం మద్దిలో ఇటుకబట్టీలు కలిగిన వెంకటేష్ అక్కడ పనులు ముగించుకుని ఇంటికి వచ్చాడు. కాళ్లు కడుగుకునేందుకు మోటార్ ఆన్ చేయగా బయటకు వచ్చిన విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య అంజలి, మూడేళ్ల కుమారుడు, రెండేళ్ల కుమార్తె ఉన్నారు. పండగపూట గ్రామస్తులంతా విషాదంలో మునిగిపోయారు.



సాక్షి క్లాసిఫైడ్స్

**Education**

■ డైరెక్ట్ 10th, One Sitting Inter, B.A, Degree, PG, BBA, BCA, MBA, MCA, Diploma, B.Tech, M.Tech, D.Pharma, B.Pharma, B.SC (Arg), B.SC (Nursing), BEd, BL, Ph.D Eligible for All Govt Jobs, Furthier Studies and Abroad. Ph : 83417 74299 [V- 796971]

**OLD AGE HOME**

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 797111]

**SEPTIC TANK CLEAN**

■ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 27171 [V-2343]

**Real Estate**

■ గుంటూరు జిల్లాలో గోరంట్ల, లాం, JKC రోడ్డు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ X రోడ్డు, రాజధానిలోని ప్లాట్లు పొలములు అ॥కొ॥. 9948779955 [G-8640]

**FLAT FOR SALE**

■ East Facing - 3BHK 1400 Sft Flat For Sale (Individual Floor) with all amenities (Incl Cupboard works) Near NAD. Ph : 97056 99402, 81211 94944 [V-6653]

**PLOT FOR SALE**

■ సంక్రాంతి ఆఫర్ రిజిస్ట్రేషన్ 'ఫ్రీ' విశాఖ 77వ వార్డు పరిధిలో 6 లక్షలకే 111 గజాలు ఇల్లు కట్టుకునేలా 150 బిట్లు కలవు. EMI కలదు. ఫోన్ : 80196 24319, 70936 32399 [V-796970]

■ విజయనగరం భోగాపురంలో VMRDA అప్రూవ్డ్ Plots అమ్మకంనకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకులోన్ సదుపాయం కలదు. సంప్రదించండి : 89786 05566 [V-797158]

**Wanted**

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167597]

■ Wanted (M/F) MLM Leaders, Telecallers, Marketing Executives, Managers, PRO's and Agents, (P/F Time) Salary Negotiable. Ph : 93464 10329 [V- 2347]

■ Wanted Male Vice Principals, Computer Operators and Cashiers. Qualification any Degree/ B.Tech/ P.G. Age Limit: 25 to 45 years. Salary: 10000/- to 25000/- Location: Vizag. Contact: 8008557071, 9248733302 [G-4976]

**Services**

**ASTROLOGY**

■ ICAS వైజాగ్ ❖ జ్యోతిష్యం ❖ వాస్తు సర్టిఫైడ్ డిప్లొమా కోర్సులు, ❖ Online / Offline ❖ అడ్మిషన్లు జరుగుచున్నవి ❖ క్లాసులు : ప్రతీ శని, ఆదివారాలలో @ గాయత్రి కాలేజ్, ద్వారకానగర్, & @ అమర్ కాన్సెప్ట్ స్కూల్, NAD కొత్తరోడ్డు - జొన్నలగడ్డ శ్రీనివాస్, ఫోన్ : 99666 66659, 94413 89808, www.icasindia.org [V- 7525]

## గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.